



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం | 25 ఏప్రిల్ 2025 | పేజీలు 10


# అవినీతి 'మణి'.. కేరాఫ్ ఉపాధి!



శింగనమల నియోజకవర్గం, నార్పల మండలంలో తెప్పలు తెప్పలుగా ఉపాధి హామీ పనులకు సంబంధించిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గతంలో అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌ని ఆ శాఖ జిల్లా పీడీ సస్పెండ్ కూడా చేశాడు. ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ఎవరో ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది. ఆమె ఎవరూ కాదు మన నార్పలలోని అవినీతి "నాగ"మణి. ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే...

- నార్పలలో కుప్పలు తెప్పలుగా అక్రమాలు వెలుగులోకి..
- నాడు సస్పెన్షన్ అయిన ఆ మణికి మళ్లీ పోస్టింగ్?
- అవినీతికి అండదండగా నిలుస్తున్న ఓ ముఖ్య ప్రజా ప్రతినిధి
- నిజాయితీకి ఫైర్ బ్రాండ్ పవన్ తన శాఖలో అవినీతిపై స్పందిస్తాడా..

పేజీ 2

శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ :

## ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చి ఖజానా లూటి!

గ్రామాల్లో వలసలు నివారించి సొంత గ్రామాల్లోనే పనులు కల్పించే గొప్ప సంకల్పంతో ప్రభుత్వాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చాయి. అయితే కొందరు పాలకులు ఆ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తూ అక్రమ కాసుల సంపాదనకు కల్పతరువుగా మార్చుకుంటున్నారు. అందుకు మచ్చుకు ఒకటి ఉదాహరణ తీసుకుంటే... ఇటీవల నార్పల మేజర్ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ తో ఉపాధి హామీ సిబ్బంది చేతులు కలిపి అక్రమాలకు పాల్పడిన సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. అక్రమాలకు పాల్పడిన సదరు క్షేత్ర సహాయకురాలు వందమంది కూలీలు పనులకు వెళితే 1200 నుండి 1400 మంది హాజరు వేసి ప్రతి వారం లక్షలాది రూపాయల ప్రభుత్వ ఖజానాను లూటీ చేసింది. ఈ విషయం అధికారుల దృష్టికి పలువురు స్థానిక ప్రజలు తీసుకుపోవడంతో ఆ శాఖ జిల్లా పిడి నిజాయితీ గానే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా విచారణకు ఏపిడిని ఆదేశించారు. ఆ ఉన్నత అధికారి




# నాగేంద్రుడి నీడలో గుప్త..

పేజీ 4

అడ్డదారుల్లో ప్లాస్మా కళాశాలకు అనుమతులు తెచ్చుకునేందుకు యత్నం.!

లాబీయింగ్ ద్వారా పైరవీలు...

ఆర్ఐఓ కార్యాలయ అధికారులకు గుడ్ నంబర్ ఆఫర్..!!

ఆర్ఐవో ప్రలోభాలకు లొంగుతారా...

లొసుగులు ఉన్న ఫైల్ పక్కన పెడతారా...?

# వైభవంగా శ్రీ సత్యసాయి బాబా ఆరాధన ఉత్సవాలు..




భక్తులకు అన్న వస్త్రాల పంపిణీ..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీ సత్య సాయి బాబా ఆరాధన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. శ్రీ సత్య సాయి బాబా శివైక్యం చెంది 14 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో గురువారం ఉదయం ట్రస్టు సభ్యులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆరాధన ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ సత్య సాయిబాబా మహాసమాధిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. 14వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని అనే పేరుతో శ్రీ సత్య సాయి బాబా బోధనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రచారం చేయడా నికి అవసరమైన వాహనాలను ట్రస్ట్ సభ్యులు ప్రారంభించారు.

మిగతా 3లో



## స్వచ్ఛ ఆంధ్ర గ్రామీణ ఉత్తమ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్‌కు సన్మానం

### పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న జిల్లా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జాతీయ పంచాయతీరాజ్ రాష్ట్రస్థాయి దినోత్సవంను గురువారం విజయవాడలోని సి కె కన్వెన్షన్ హాలులో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర కమిషనర్ నుంచి అనంతపురం జిల్లాకు స్వచ్ఛ్ ఆంధ్ర గ్రామీణ ఉత్తమ అవార్డు రావడం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా డిపిఓ నాగరాజు నాయుడు, డివిజన్ల అధికారి విజయ్ కుమార్, జిల్లా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దినోత్సవం లోనే పంచాయతీరాజ్ రాష్ట్ర కమిషనర్ ఆహ్వానం మేరకు జిల్లా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య అనంతపురం జిల్లా నుంచి రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ , కార్యదర్శులు హిదాయతుల్లా, సర్దార్, రెడ్డమ్మ, అనిల్, వరలక్ష్మి, పల్లవి, ఎంపీడీఓ లు సాల్మాన్ రాజ్, సౌజన్య, ఈవో ఆర్డీలు లు నాగేశ్వరా శాస్త్రి, ఆనంద్ ప్రసాద్, సదా శివ, శైలజ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన ఏకైక విద్యా సంస్థ పాత బాలాజీ

నల్లమాడ, మేజర్ న్యూస్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధిస్తూ... మండల టాపర్ గా నిలిచిన పాత బాలాజీ నిలిచింది. పాత బాలాజీ పాఠశాల విద్యార్థులు 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 19మంది అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఆ 19 మందిలో వై .శివ సాయి కుమార్ రెడ్డి 546 మార్కులు, పి. వందన 522 మార్కులు, బి. కౌశిక్ 521 మార్కులు , డి. హర్షిత 512 మార్కులు, కె. రాజేష్ 510 మార్కులు, ఎం. అభినయ 509 మార్కులు సాధించడం జరిగింది.19 మంది విద్యార్థుల లో ఫస్ట్ క్లాస్ 17 మంది విద్యార్థులు, మిగతా ఇద్దరు సెకండ్ క్లాస్ లో పాస్ అవ్వడం జరిగింది.ఇంతటి గొప్ప విజయాన్ని అందించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ పోలె వెంకట్ రెడ్డి , కరెస్పాండెంట్ పోలె స్వర్ణలత , ఉపాధ్యాయ బృందం కు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

### వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్య నేరమని, కొంతమంది తల్లిదండ్రులు మగ పిల్లల మీద మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ చేసి గర్భస్థ శిశువు ఆడపిల్ల అయితే అబార్షన్ చేయించుకుంటున్నారని, ఇలాంటి చర్యలు చట్టరీత్యా నేరమని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాల్య వివాహాలు, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్ల వయస్సు నిండాకే పెళ్లిళ్లు చేయాలని, అంతకన్నా తక్కువ వయసులో పెళ్లిళ్లు చేస్తే చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన అమ్మాయిల చదువుతోపాటు ఆరోగ్యం పాడవుతాయని గుర్తు చేశారు. బాలవివాహాల వలన టీనేజ్ ప్రెగ్నెన్సీ రావడంతో పుట్టబోయే పిల్లలపై కూడా ప్రతికూల ఆరోగ్య ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. మృత శిశువులు జన్మించడం, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, అనారోగ్య సమస్యలతో జన్మించడం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించిన కూడేరు ఎంపీడీవో కుల్లయ్ స్వామి



కూడేరు మేజర్ న్యూస్: స్థానిక మండల కేంద్రమైన కూడేరు ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం ఎంపీడీవో కుల్లాయి స్వామి ఆధ్వర్యంలో పంచాయతీ దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక మండల అధికారులతో నిర్వహించారు. మండల ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయ తీలుగా ఏర్పాటైనప్పటినుండి నాటినుండి నేటి వరకు పంచాయతీల గ్రామాలఅభివృద్ధి దేశానికి పట్టు కొమ్మలంటా"మని వాటి ప్రాధాన్యత తదితర అంశాలపై అధికారులకు తెలియజేశారు. చర్చించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఈఓఆర్డి రాధాకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగదివ్య, ఏపీవో పోలేరయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీలు పంచాయతీరాజ్ వివిధ శాఖలకు సంబంధించి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 600కు 585మార్కులు సాధించిన ఎర్రగుడికి చెందిన విద్యార్థిని బోయ ఇందు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామానికి చెందిన బోయ ఇందుకు 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి గ్రామానికే పేరు తెచ్చిందని గ్రామ ప్రజలు అభినందించారు. వివరాలలోకి వెళితే ఎర్రగుడి గ్రామానికి చెందిన కూలి పనులు చేసుకుంటున్న టైలర్ ఆంజనేయులు, సుజాత కూతురు ఇందు గుత్తిఏపిఆర్ఎస్ పాఠశాల నందు పదవ తరగతి చదివి 600కు 585 మార్కులు సాధించింది. విద్యార్థిని వారి తల్లి తండ్రి కష్టాలను చూసి ఎలాగైనా పదవ తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకోవాలని పట్టదలతో చదివి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. అత్యధిక మార్కులు రావడంతో తల్లి తండ్రి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి.

## అవినీతి“మణి”...కేరాఫ్ ఉపాధి!!

మొదటి పేజీ తరువాయి

ఆదేశాల మేరకు ఏప్రిల్ 10వ తేదిన ఏపీడి పనులు జరుగుతున్న ప్రాంతంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఫీల్డ్ అసిస్టెంట్ చేత కూలీలను లెక్కించగా 193 మంది హాజరైనట్లు తేలింది. అయినప్పటికీ సదరు ఫీల్డ్ అసిస్టెంట్ అధికారుల తనిఖీలను లెక్కచేయకుండా 464 మంది కూలీలు పనులకు వెళ్లినట్లుగా హాజరు నమోదు చేసింది. దీంతో అనుమానం వచ్చిన విచారణ అధికారి ముందు తర్వాత రోజులు ఎన్ఎంఎంఎస్ రిపోర్టును పరిశీలించగా దాదాపు 1000 మందికి పైనే కూలీలు పనికి వచ్చినట్లుగా ఒకే వ్యక్తుల ఫోటోలతో పలు నకిలీ మస్టర్లు సృష్టించినట్లు తేలింది. దీంతో సదరు విచారణ అధికారి నార్పల పంచాయతీలో అవినీతి పతాక స్థాయికి చేరిందని ప్రతివారం రూ. లక్షల్లో ప్రభుత్వ ఖజానాకు లూటీ కొట్టారని పీడీకి నివేదిక సమర్పించారు. దీంతో జిల్లా పిడి సలీమ్ ఈ నెల 12న క్షేత్ర సహాయకురాలు నాగమణిని విధుల నుండి తొలగిస్తూ స్థానిక ఎంపీడీవో కు ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతి మణికి అండగా ఓ ప్రజా ప్రతినిధి ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన ఆ మణికి అండదండగా నియోజకవర్గానికి చెందిన ముఖ్య ప్రజా ప్రతినిధి కాపాడే బాధ్యత తీసుకొని సంబంధిత మండల అధికారి నుండి సస్పెండ్ కాపీని ఫీల్డ్ అసిస్టెంట్ కు ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి కూడా తెచ్చింది. ఇదే విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో చేసేదేమీ లేక ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుండి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు ఆమెకు అందజేశారు. అయితే సదరు ఫీల్డ్ అసిస్టెంట్ తానే మళ్ళీ అధికారిగా ఇక్కడికి వస్తానని, తనను ఎవరు తొలగించలేరని, తనకోసం అవసరమైతే ఆ నియోజకవర్గపు ముఖ్య ప్రజా ప్రతినిధి నే ఆ పి డి తో వెళ్లి మాట్లాడి అక్రమాలు అన్నిటిని కూడా సక్రమంగా చూపించి అదే ప్రాంతంలోనే తనను కొనసాగించేలా చేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ అధికారిణి అవినీతి మణికి సంబంధించిన మరింత సమాచారాన్ని అనగా లూటీ చేసిన ఆ ప్రభుత్వ ఖజానాను ఎందుకు రికవరీ చేయలేదు. అవినీతి సొమ్ము ఏ ప్రజాప్రతినిధికి, ఏ అధికారికి అందించానని చెబుతోంది. అసలు ఈమె వెనకున్న ఆ ముఖ్య ప్రజా ప్రతినిధి ఎవరూ అన్న వివరాలన్నింటిని మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తాము.

## ఆలయ భూముల కౌలుకు బహిరంగ వేలం

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాగులపాడు గ్రామంలో వెలసిన శ్రీ రామేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ అహోబిలేశ్వర దేవాలయాల పరిధిలోని భూములను ఒక ఏడాది కౌలు చేసుకునేందుకు ఈ నెల 29వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి అంగడాల కృష్ణయ్య తెలిపారు. గురువారం ఏవో కృష్ణయ్య వేలం వివరాలను విలేకరులకు వెల్లడించారు. వేలం 2025 ఏప్రిల్ 29వ తేదీ ( మంగళవారం) ఉదయం 11 గంటలకు శ్రీ రామేశ్వర స్వామి దేవస్థాన ఆవరణమునందు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రూ.1000లు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. దేవస్థానానికి బాకీలు ఉన్నా, ఎలాంటి లావాదేవీలు కలిగి ఉన్నా వేలంలో పాల్గొనే అర్హత ఉండదన్నారు. పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పాడిన పాట మొత్తం చెల్లించి తగిన రసీదు పొందాలని సూచించారు. అలా చెల్లించని ఎడల డిపాజిట్లు అపరాధ రుసుము కింద జమ చేసుకొని తిరిగివేలం నిర్వహిస్తామని చెప్పారు. వేలాన్ని రద్దు చేయడానికి, వాయిదా వేయడానికి దేవాదాయ శాఖకు పూర్తిగా అధికారం ఉంటుందని తెలిపారు. వేలం హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరుకు లోబడి ఉంటుందని, కౌలు మధ్యకాలంలో ప్రభుత్వము కౌలు భూమి అమ్ముటకు ఉత్తర్వు జారీచేసినచో కౌలు భూమిని దేవాదాయ శాఖ పూర్తి అధికారం కలిగి ఉంటుందన్నారు.

## కాశ్మీర్ లో జరిగిన విధ్వంసఖాండ యావత్ హిందువులను కలిచి వేసింది

### హిందువుల శాంతి నిరసన ర్యాలీ

### ఉగ్రవాదులను ఏరిపారేయాలని డిమాండ్



కనేకల్లు, మేజర్ న్యూస్ : కాశ్మీర్లో అనంతనాగ్ జిల్లా పెహల్గాం లో హిందూ పర్యాటకులు మీద చేసినవంటి ఉగ్రవాద చర్య ఖండించదగినది. అందులో మరణించినటువంటి భారతీయ హిందువులు తమ కుటుంబ సభ్యులు కోల్పోయి ఎంతో దీనమైన స్థితిని అనుభవించడం జరిగింది. ఇందుకు విరుద్ధంగా మొత్తం యావత్ హైందవ జాతి ఈ ఉగ్ర దాడిని ఖండిస్తూ కనేకల్ పట్టణమునందు గురువారం శ్రీ చిక్కనేశ్వర దేవాలయం సర్కిల్ నుండి యావత్ హిందువులు అందరూ ఐక్యమత్యంతో విశ్వహిందూ పరిషత్తు మరియు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ పడదానికి వెళ్లిన హిందువులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి ప్రాణాలను బలిగొన్న వారిని ఉగ్రవాదాన్ని ఏరిపారేయాలి అని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు నిజంగా పోరాడాలని ఉంటే ధైర్యంగా ఇండియా సైన్యాన్ని ఎదుర్కోవాలని అన్నారు. భారతదేశం శాంతి శాంతి అని ప్రపంచ శాంతి కోరుకుంటుంది కాబట్టి ఆ పాకిస్తాన్ ఉగ్రవాదులు ఇప్పటివరకు బతికి మట్టపెడుతున్నారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖచ్చితంగా పెద్ద గుణపాఠం చెబుతాడు అన్నారు. శివైక్యం అయినవారికి అశ్రునివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగఢ సానుభూతిని తెలియజేశారు. హిందువులు అందరూ ఐక్యమత్యంతో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందూ బంధువులందరూ క్రమశిక్షణతో పాల్గొన్నారు.

## బెలుగుప్ప పంచాయితీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ దినోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో స్థానిక పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ సాలీ బాయి ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ శివరంజని, టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొని పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారుల నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్నారని, అందులో భాగంగా గురువారం పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు గాంధీజీ కలలు గన్న స్వరాజ్యం సిద్ధించడానికి కోసం పంచాయతీరాజ్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం అమలు తెచ్చిందని, పంచాయతీరాజ్ శాఖలో గ్రామపంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ని మూడంచెల కలిగిన స్థానిక సంస్థలు కీలకపాత్రను పోషిస్తా యని, గ్రామాల అభివృద్ధి వికేంద్రీకరణ కోసం పంచాయతీ శాఖ ఎంతో తోడ్పాటు నిచ్చిందని అన్నారు. పల్లెలు దేశాభివృద్ధిలో కీలకం కనుక స్థానిక సంస్థలు క్షేత్రస్థాయిలో బలంగా పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం అధికారులు నాయకులు గ్రామంను శుభ్రంగా ఉంచి, విద్యుత్తు, నీరు సక్రమంగా వచ్చే విధంగా పనిచేసినందుకు గ్రామంను పరిశుభ్రంగా ఉంచిన స్వచ్ఛభారత్ సిబ్బందికి పూలమాలవేసి శాలువాతో సన్మానించడం జరిగింది.

## ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

### నివాళులర్పించిన టీడీపీ, వీహెచ్ పీ, వైఎస్సార్సీపీ, బీజేపీ



రాయదుర్గం, మేజర్ న్యూస్: జమ్మూకాశ్మీర్ లోని పెహల్గామ్ లో పర్యాటకు లపై ఉగ్రవాదుల చేసిన దాడి పిరికిపంద చర్య అని, ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఆయన అధ్యక్షతన పట్టణంలోని 1వ వార్డులో గురువారం టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో అశువులు బాసిన 28 మంది పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ ఆయన మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు చేయడం సహించరానిదన్నారు. ఉగ్రవాదులు ప్రయోగించిన ప్రతి తూటాకు తగిన సమయంలో భారత్ సమాధానం చెబుతుందని ఆయన హెచ్చరించారు.

### వీహెచ్పీ , బీజేపీ , వైఎస్సార్సీపి ఆధ్వర్యంలో...

పెహల్గాం ఘటనపై విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ప్రదర్శన తో ఉగ్రదాడి మృతులకు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక వినాయక సర్కిల్ నుండి ఆర్ అండ్ బీ అతిథి గృహం వరకు కొవ్వొత్తులు తో ర్యాలీ నిర్వహించి మృతుల పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. కణేకల్లు రోడ్డు సర్కిల్ లో మానవహారంగా ఏర్పడి పాకిస్తాన్ దుశ్చర్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. అలాగే వైఎస్సార్సీపీ నాయకులు కూడా పెహల్గాం ఘటనలో మృతి చెందిన 28 మంది పర్యాటకుల ఆత్మలకు శాంతి కలగాలని కోరుతూ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి వినాయక సర్కిల్ వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. పాకిస్తాన్ ప్రేరేపిత మతోన్మాద ఉగ్ర వాదులు పెహల్గాంలో హిందువులను టార్గెట్ చేసి, ఊచకోతకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అలాగే బీజేపీ ఆధ్వర్యంలో కూడా స్థానిక వినాయకసర్కిల్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు.

# వైభవంగా శ్రీ సత్యసాయిబాబా ఆరాధన ఉత్సవాలు..





▸▸ మొదటి పేజీ తరువాయి

ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ప్రశాంతి నిలయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో మహా నారాయణ సేవ నిర్వహించారు. పుట్టపర్తి మండలంతో పాటు చుట్టుపక్కల మండలాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నారాయణ సేవలో భాగంగా సత్య సాయి ట్రస్టు సభ్యులు రత్నాకర్, చక్రవర్తి, నిమిష్ పాండే లతో పాటు పాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు భక్తులకు అన్న వస్త్రాలను అందజేశారు. స్టేడియంలో శ్రీ సత్య సాయి బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించిన అనంతరం రత్నాకర్ భక్తులకు అన్న వస్త్రాలను పంపిణీ చేశారు. దాదాపు 30,000 మంది భక్తులకు ట్రస్టు సభ్యులు సేవా సమితి సభ్యులతో కలిసి వస్త్రాలను పంపిణీ చేశారు. మహా నారాయణ సేవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో భక్తులు ఇబ్బందులకు గురికాకుండా ప్రశాంతి నిలయం వర్గాలు మంచినీటితో పాటు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. శ్రీ సత్య సాయి బాబా ఆరాధన సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో భక్తులకు భోజన సౌకర్యం తో పాటు మంచినీరు, మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ మాట్లాడుతూ ఇప్పటినుంచి నవంబర్ వరకు శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గ్రామ సభలో రసాభస- బీజేపీ మండల అధ్యక్షునిపై పారిశుద్ధ్య కార్మికులు దాడి

- బీజేపీ నాయకులపై ఈఓ ఫిర్యాదు

- గ్రామ పంచాయతీ సిబ్బందిపై బీజేపీ నాయకులు ఫిర్యాదు



**పామిడి, మేజర్ న్యూస్:** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రామ సభ రసాభాసగా మారింది. ఒకవైపు గ్రామసభ జరుగుతుండగా పారిశుద్ధ్య కార్మికులు, బీజేపీ నాయకులు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. బీజేపీ మండల అధ్యక్షుడు అం జినాయక్ చౌహాన్, మండల ప్రధాన కార్యదర్శి కొడవండ్ల కుమారస్వామి విధులకు ఆటంకం కల్గిస్తూ దురుసుగా ప్రవర్థించి బెదిరిస్తూ దాడికి పాల్పడినట్లు ఈఓ గో పాల్ ఆరోపించారు. ఈ వాగ్వివాదంపై పోలీసు స్టేషన్లో పంచాయతీ అధికారులు, సిబ్బందితో వెళ్లి ఈఓ గోపాల్ ఫిర్యాదు చేశారు. ఈఓ గోపాల్ అక్రమాలకు తాము అడ్డు తగులుతున్నామని భావించి పారిశుద్ధ్య కార్మికులతో ఈఓ గోపాల్ తమపై దాడి చేయించాడని బీజేపీ మండల అధ్యక్షులు అంజినాయక్ చౌహాన్, కొడవండ్ల కుమారస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇరువురు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ఫిర్యాదులపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి విచారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జాతీయ సమగ్రతకు... గ్రామపంచాయతీలు పట్టుకొమ్మలు

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ సమగ్రతకు గ్రామపంచాయతీలు పట్టుకొమ్మలు అని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, సర్పంచ్ మీనుగలలిత అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభ ఏర్పాటు చేసి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ పరిపాలనలో కొన్ని అంశాల్లో గ్రామపంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ భారత పార్లమెంట్ చేసిన 73వ రాజ్యాంగ సవరణ అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి ఏటా ఏప్రిల్ 24వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. అంతకుముందు ఎంపీడీవో రవి ప్రసాద్, ఉపాధి ఏపీవో విమల, మండల పరిషత్, ఉపాధి సిబ్బందితో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల వెంకటేశులు, మండల పరిషత్ ఎగువ శ్రేణి సహాయకులు కృష్ణనాయక్, దిగువ శ్రేణి సహాయకులు జావిద్, మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ప్రకాష్ గౌడ్, ఎంపీటీసీ సభ్యులు డి వన్నూరు సాబ్, ఉపాధి సిబ్బంది, పంచాయతీ పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11.00గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు, మండల ఎంపీపీ సి పెద్దన్న అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది. మండల సర్వసభ్య సమావేశంనకు జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసి సభ్యులు, సర్పంచ్ లు, వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు మరియు పంచాయతి కార్యదర్శులు అందరూ తప్పక హాజరు కావలెనని కోరడమైనది. మండల స్థాయి అధికారులు అందరూ మీమీ శాఖలకు సంబంధించిన తాజా ప్రగతి నివేదికలతో హాజరు కావలెనని ఎంపీడీవో లక్ష్మీనారాయణ కోరడమైనది.

## శ్రీ వాణి స్కూల్లో ఘనంగా

# స్కూల్ డే ఫంక్షన్

ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్






**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో స్కూల్ డే ఫంక్షన్ బుధవారం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ స్కూల్ డే ఫంక్షన్ కు మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కూడేరు సి రాజు, టీచర్ మల్లికార్జున యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథులను స్వాగతం పలుకుతూ విద్యార్థుల చేత ప్రేరేడ్ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్,టీచర్ మల్లికార్జున యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ హేమావతి అధ్యక్షత వహించారు. అనంతరం ముఖ్యఅతిథి మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మార్కులు ర్యాంకులు కాకుండా విలువలతో కూడిన విద్యను బోధించాలని యాజమాన్యానికి సూచించారు, టీచర్ మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ, శ్రీ వాణి స్కూల్ అనతి కాలంలోనే అంచలంచలుగా ఎదిగి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ మండలంలోని ప్రజలకు దూర ప్రాంతాలకు పోకుండా కూడేరు మండలంలోని విద్యను అభ్యసించడానికి అనుకూలంగా ఉందని మండల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఈ సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ చేతుల మెమెంటోలు,షీల్డ్,మెడల్స్ అందజేశారు, అనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు మంత్రముగ్ధ లయ్యారు, ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా సక్సెస్ చేసిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం తరపున ముఖ్య అతిథులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ ఓట్ ఆఫ్ థాంక్స్ తెలియజేశారు.

## తగ్గుపర్తి గ్రామపంచాయతీకి ప్రత్యేక ఆహ్వానం

విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని సికె కన్వెన్షన్ హాల్ నందు, నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు పంచాయతీరాజ్ మంత్రి వారి సమక్షంలో సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు వారికి కమీషనర్ పంచాయతీ రాజ్ నుంచి ప్రత్యేక ఆహ్వానం మేరకు గురువారం జరిగిన కార్యక్రమానికి హాజరైన తగ్గుపర్తి సర్పంచ్ డబ్బర మౌనిక, పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, సింగల్ విండో మాజీ అధ్యక్షులు వెంకట్ నాయుడు, దామోదర్ నాయుడు, వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానంతరం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా విజయవా డలో ఉత్తమ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు శుభాకాంక్షలు తెలపడమైనది.

## ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం



**పామిడి, మేజర్ న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ తేజోత్న్న ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగాని ర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరచిన పంచాయతీ కార్యదర్శు లను, ఆధార్ డిజిటల్ అసిస్టెంట్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అరుదైన ఆపరేషన్ సక్సెస్



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సి)లో గంగావతి అనే మహిళకు చేసిన కణతి లో మా ఎక్యూమినేటా (కణతి) అనే అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు వైద్యాధికారి డాక్టర్ శివకార్తీకరెడ్డి పేర్కొన్నారు యాడికి పట్టణానికి చెందిన గంగావతి కణతి సమస్యతో బాధపడుతూ ప్రభుత్వాసుపత్రిలో వైద్యులను సంప్రదించడంతో జనరల్ సర్జన్ డాక్టర్ కమలాధర్ పరిశీలించి శస్త్ర చికిత్స ఎంతో అవసరమని సూచించారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఉచితంగా ప్రభుత్వాసుపత్రిలోనే ఆపరేషన్ చేసి కణతిని తొలగించి ఆమెకు ఉపశ మనం కల్పించారు. ఆపరేషన్కు సహకరించిన వైద్యాధికారి డాక్టర్ జీ శివకార్తీక్ రెడ్డి, హెడ్ నర్స్ శివకుమారి, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ అంజినప్పు, వైద్య బృందానికి గంగావతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**SREE MOOKAMBIKA MACC SOCIETY LTD.**
(Reg.No. AMC/ATP/DCO/2018/4817)
# 14-37-S6, Appu Residency, Raghuveera Lane, Kamala Nagar,
ANANTAPURAMU-515001. Ph :08554-297414
e-mail :sreemookabicamaccsocietyltd@gmail.com

**NOTICE** Date : 24-04-2025

The 7th Annual General Body Meeting of Sree Mookambika Mutually Aided Cooperative Credit Society Limited., Anantapuramu will be held at it's Registered Office, Premises bearing # 14-37, Shop No.6, Appu Residency, Raghuveera Lane, Kamala Nagar, Ananthapuramu on 21-05-2025 at 11 A.M. (Wednesday)

All the Members are requested to attend the Meeting. The Agenda items are

1) Presentation of Annual Report for the Year ending March 2025
2) To approve the Audited Balance Sheet, Profit & Loss Account together with Auditor's report for the year ended 31st March, 2025
3) To allocate net surplus over expenditures and reserves (already allocated as per bye-laws) for the year 2024-25 as per Bye-Law No. 44(f).
4) Appointment of Auditor for the Year 2025-26 and to fix their remuneration.
5) To elect the directors among the eligible members as per the bye-law-31.
6) To approve the budget for the year 2025-26.
7) To approve the raise of share capital and increase the number of Directors.
8) To consider the amendments of bye-laws if any and
9) Any other subject that may be placed before the General Body Meeting with the permission of the Chairman.

**CHAIRMAN**
**Sree Mookabika MACC Society Ltd., Ananthapuramu.**

అడ్డదారుల్లో ప్లాస్మా కళాశాలకు అనుమతులు తెచ్చుకునేందుకు యత్నం.!

# నాగేంద్రుడి నీడలో గుప్త




**అనంతపురం మేజర్ న్యూస్ :** ప్లాస్మా... పాపాల పుట్టలో పాములు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నారాయణ కళాశాలలో పనిచేసిన పూర్వ అధ్యాపకులు ధన దాహంతో ఫ్యాకల్టీ అవతారం ఎత్తి అడ్డగోలు గా అకాడమీ ఏర్పాటు చేశారు. ఎడ్యుకేషన్ క్రైమ్ కి తావు లేకుండా అకాడమీ ఏర్పాటు చేసుకుంటే ఎవరికి ఇబ్బంది లేదు. అయితే హాజరు ఒకచోట తరగతులు మరోచోట నిర్వహించేలా లోపాయ కారి ఒప్పందంతో వ్యవహారం సాగించడమే ఇక్కడ సమస్య. ఇదంతా ఒక ఎత్తు అయితే మెటీరియల్ విషయంలో రాజస్థాన్, కోట అంటూ ఊదరగొట్టారు. అకాడమీలో జరిగిన అనేక అంశాలను మేజర్ న్యూస్ నిశిత పరిశీలనలో ఒక్కొక్కటిగా వెలుగులోకి తీసుకొస్తోంది. తీసుకురాబోతోంది కూడా. ఇక తాజాగా ప్లాస్మా కళాశాల ఏర్పాటుకు ఆ అయ్యవారు నిర్ణయిం చారు. ఆ విషయమే ఇప్పుడు ఓసారి పరిశీలిద్దాం.

లాబీయింగ్ ద్వారా పైరవీలు...

ఆర్ఐఓ కార్యాలయ అధికారులను గుడ్ నంబర్ ఆఫర్..!!

ఆర్ఐవో ప్రలోభాలకు లొంగుతారా... లొసుగులు ఉన్న ఫైల్ పక్కన పెడతారా...?

## నాగేంద్రుడి నీడలో గుప్త..

**ప్లాస్మా అకాడమీ నిర్వాహకులలో ఒకరైన గుప్తా.. నాగేంద్రుడి నీడలో ఉండిపోయారు. అసలు ఎవరి నాగేంద్ర అన్న ప్రశ్న మొదలైనప్పుడు.. ప్లాస్మా అకాడమీ నిర్వాహకులు ఏమి చేయాలన్నా.. ఇతని ద్వారానే చేయిస్తారని తెలిసింది. ఇది బయటకు తెలిసిన విషయం. అయితే వారు ఏమి చేయాలన్నా..**

**ఆ నాగేంద్రుడే చెబుతాడని లోగుట్టు తెలిసినవారికి బాగా ఎరుక. అయితే ఏడు సంవత్సరాలుగా అకాడమీ నిర్వహించిన గుప్తా, ముస్తాక్ కు ఈ నాగేంద్ర బలవయ్యాడా.. బలహీనతగా మారాడా.. నాగేంద్ర వచ్చిన తర్వాత రిజల్ట్ ఎలా ఉంది.. బ్రాండ్ ఎలా దెబ్బతినింది..**

**విద్యాశాఖ నియమాలు ఎలా తుంగలో తొక్కారు.. అందరి పేర్లు చెప్పి మెయింటెనెన్స్ పేరిట ఎంతెంత బొక్కేశాడు..? ఇంతే కాదు సుమ.. గతంలో అక్కడ చదువుకున్న విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలతో సహా ప్లాస్మా లో జరుగుతున్న కంటెంట్ పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

### ఆర్ఐవో లొంగుతారా... లొసుగులు ఉన్న ఫైల్ పక్కన పెడతారా...?

రాప్తాడు సమీపంలో ప్లాస్మా కళాశాల ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. నియమ నిబంధనలు మేరకు కళాశాలను ఏర్పాటు చేస్తే ఎవరికి సమస్య లేదు. ముందు నుంచి విద్యారంగంలో వక్ర బుద్ధితో ముందుకు పోతున్న ప్లాస్మా యాజమాన్యం అడ్డదారుల్లో కళాశాలకు అనుమతి తెచ్చుకోవాలని ముమ్మరయత్నం చేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఆర్ ఐఓ కార్యాలయ అధికారులకు గుడ్ నంబర్ ఆఫర్ చేసినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదే నేపథ్యంలో ఆర్ఐఓను సైతం ప్రలోభాలకు గురి చేస్తున్నారు. మరి ఆర్ఐఓ ఇలాంటి ప్రలోభాలకు లొంగుతారా..? లేక లొసుగులతో ఉన్న ఫైళ్లను పక్కన పెడతారా.. ఆర్ఐఓ నిజాయితీకి ప్లాస్మా సవాల్.




## పదవ తరగతి ఫలితాలలో నవభారత్ ప్రభంజనం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** తాజాగా ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో అనం తపురం నవభారత్ విద్యార్థులు 99 హాజరు శాతంతో ప్రభంజనం సృష్టించారు. ఎం. నందకిషోర్ 582 మార్కులు, జి.అరవింద్ యాదవ్ 576 మార్కులు,కె.సాత్విక 576 మార్కులు,ఎం.హేమలత 573,జి.శ్రేయ 570 మార్కులతో పాటు 35 మంది విద్యార్థులు 500 ఆపై మార్కులతో విజయదుందుభి మ్రోగించారు .99 శాతం పాస్ పర్సెంటేజ్ తో సాధారణ విద్యార్థులతో అసామాన్యమైన మార్కులు సాధించిన విద్యార్థుల ను కరస్పాండెంట్ నిట్టూరు శశి భూషణ్ అభినందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాల యాజమాన్యం యొక్క క్రమశిక్షణతో కూడిన విద్య అందించడమే ఈ ఫలితాలని ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు కృష్ణవేణి పేర్కొన్నారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తుల గుర్తింపుకు ప్రత్యేక చొరవ




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న పీడియాట్రిక్ వార్డులో తల సేమియా వ్యాధి ని గుర్తించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంకల్ప ఇండియా ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తలసేమియా వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా శుభపరిణామం అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల 1500 మందికి స్క్రీనింగ్ చేయగా వారిలో 40 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. గర్భస్థ దశలోనే గుర్తించడం ద్వారా తగిన చర్యలతో పెద్ద ఎత్తున వాటిని రూపుమాపేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ హెచ్ ఓ డి రవికుమార్, ప్రవీణ్ దిన్ కుమార్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సంచలన ఫలితాలు

### అనంతపురం జోన్ ఇంచార్జ్ శివకుమార్

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురంలోని ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఈరోజు వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో సంచలమైన ఫలితాలు నమోదు చేసింది. సందర్భంగా ఎస్ఆర్ స్కూల్ అనంతపురం జోన్ ఇంచార్జ్ శివకుమార్ మాట్లాడుతూ.. 600 గాను 590,,575,,575,,571 అత్యధిక మార్కులతో పాటు 550 మార్కులు 550 మార్కులు 9 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. 39 మంది విద్యార్థులు 500 మార్కులు దాటారు అని తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల హవా కొనసాగుతుందని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఏజీఎం




వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ ఓ.రాజేష్ వైస్ ప్రిన్సిపాల్ కె.రవిచంద్ర ను అభినందించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను చైర్మన్ ఏ వరద రెడ్డి డైరెక్టర్లు ఏ సంతోష్ రెడ్డి ఏ మధుకర్ రెడ్డి విద్యార్థులను ఆశీర్వదించి మీరు భవిష్యత్తులో గొప్ప స్థానాలకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సి జగన్ మోహన్ రెడ్డి డీన్ రాధాకృష్ణ ,పాఠశాల ప్రిన్సిపాల్ లు కె జగదీష్ బాబు,,భవాని, సి కల్పన అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన కన్నీటి నివాళి...

**ఉగ్రదాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి...**

**ఉగ్ర చర్యలను ముష్కర మూకలను ఎన్డీఏ ప్రభుత్వం తుద పెడుతుందని భావోద్వేగా ప్రకటన...**

**సాయంత్రం సప్తగిరి సర్కిల్ లో మృతుల ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన...**




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ కన్నీటి నివాళులు అర్పించింది. జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ సూచనలతో నగర పొదిలి బాబురావు అధ్యక్షతన మూడు రోజుల సంతాప దినాలలో భాగంగా రెండవ రోజు గురువారం అనంతపురం మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న భారత జెండా సర్కిల్లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. సాయంత్రం సప్తగిరి సర్కిల్ లో మృతుల ఆత్మకు శాంతి కలగాలని క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. దేశ సమగ్రత... శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొంటామ న్నారు. ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్ర చర్యలను ముష్కర మూకలను ఎన్డీఏ ప్రభుత్వం తుద పెడుతుందని భావోద్వేగా ప్రకటన చేశారు. కార్యక్రమంలో కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, రాయలసీమ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షుడు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, శ్రీ పెండ్యాల చక్రపాణి, నగర కార్యదర్శులు విశ్వనాథ్, లాల్ స్వామి, కుమ్మర మురళి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, నగర సహాయ కార్యదర్శి నెట్టికంటి హరీష్, మరియు వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, శైలజ, పార్వతి, విజయదుర్గ నాయకులు చిరు, ఎంవీ.శ్రీనివాస్, వెంకట సాయి, హిద్దూ, ఆరేటి వంశీ, నాగరాజు, రమణ, శ్రీ ప్రసాద్, హరి, వంశీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ముస్లిం బాల బాలికలకు ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాఫిజ్ వలి అల్లా తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రామ్ నగర్ లోని దారుల్ ఎహసాన్ మదరసా లో శిక్షణ శిబిరం కొనసాగుతోందన్నారు. 40 రోజులపాటు శిక్షణ ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు ప్రత్యేకమైన దువాలు, ముస్లిం ఆచరణ విధానంపై ఇందులో శిక్షణ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9052774986. సంప్రదించాలన్నారు.

## పది ఫలితాల్లో అనంతపురం రూరల్ మండల టాపర్‌గా వి. తరణి



అనంతపురము రూరల్, మేజర్ న్యూస్: పది పరీక్షల ఫలితాలలో అనంతపురం రూరల్ మండలం పాపంపేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి వి. తరణి 570మార్కులు సాధించిన మండల టాపర్ నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన, ఉత్తీర్ణత సాధించిన పాఠశాల విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయి తినిపించి తమ ఆనందాన్ని ఉపాధ్యాయులతో పంచుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ పట్టుదలతో మార్కులు సాధించి పాఠశాల పేరును, ఉపాధ్యాయుల పేరును కీర్తించే విధంగా కృషి చేసిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఇదే పాఠశాలలో చదివిన అదిలాఖనం 567, వి. మంజుల 562, అబిదా 553, కే శ్రావణి 551, ఇందుమతి 545, వి కార్తీక్ 537 మార్కులు సాధించి సత్తా చాటారని ఆయన తెలిపారు.

## రివైజ్డ్ రిడిప్లయ్మెంట్ కౌన్సిలింగ్‌ను నిర్వహించాలని డిఎంహెచ్‌ఓకు వినతి

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**



:ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో జరిగే డివైజ్డ్ రెడిప్లై మెంట్ కౌన్సిలింగ్ ను సత్యసాయి జిల్లాలోని నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ గురువారం జిల్లా డిఎంహెచ్వో పైరోజా బేగంకు హెల్త్ ఆక్సిడెంట్లు (మెయిల్) వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాలు కూడా అలాగే ఇచ్చిం దని ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన కాకుండా, కొత్త జిల్లాల ప్రాతిపదికన కౌన్సెలింగ్ నిర్వహిస్తే మాకు న్యాయం చేసిన వాళ్ళు అవుతారని డిఎంహెచ్వో ను కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వ హిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లాలోనే కౌన్సిలింగ్ జరపాలని విన్నవించారు. ఈ విషయంపై డి ఎం హెచ్ వో స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు చూస్తామని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వున్న ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ వర్ధన్ రాథోడ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో అనంతపురం జిల్లాకు చెందిన రామావత్ శ్రీ వర్ధన్ రాథోడ్ (హాల్ టికెట్ నెం. 251 2121543 ) 585 మార్కులతో ఫస్ట్ డివిజన్లో ఉత్తీర్ణత సాధించి సత్తా చాటాడు. విద్యార్థి శ్రీ వర్ధన్ సైన్సు సబ్జెక్టులో 100కు 100 మార్కులు సాధించాడు. మంచి ఫలితాలు సాధించిన కుమారుడిని తల్లిదండ్రులు సుగాలి శ్రీనివాస్ నాయక్ అభినందించారు. కేక్ కట్ చేసి కుమారునికి తినిపించి.. పై తరగతులలో మరిన్ని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లు రాయితీపై రైతులకు అందించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులకు శక్తి మాన్ (36,42 బ్లేడు) రోటవేటర్, మడకలు 5,7,9 విత్తనగొర్రు, పాసే గుంటక, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ విడర్, పవర్ స్ప్రేయర్లు బ్యాటరీ స్ప్రేయర్లు, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్ మొదలైన పరికరాలు అందుబాటులో ఉన్నాయి. కావాల్సిన రైతులు మీ సమీపంలోని రైతు సేవ కేంద్రంలో ఈ నెల 30 తేదీ లోపు అప్లై చేయాలన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్న పి. ప్రవీణ్ బాబు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని డిపిఆర్సి సమావేశ భవనంలో గురువారం నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ఏ .నారాయణపురం గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి పి ప్రవీణ్ బాబు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, పంచాయతీరాజ్ అధికారుల నుంచి అవార్డును అందుకున్నారు. పంచాయతీ ప్రజలకు ప్రవీణ్ బాబు అందించిన సేవలను గుర్తించి... పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు ఈ అవార్డును అందజేశారు. పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రవీణ్ బాబు తెలిపారు.

## అగస్టీన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల విజయకేతనం







అనంతపురం మేజర్ న్యూస్ : 2024-2025 సంవత్సరానికి గాను అనంతపురం సెంట్ అగస్టీన్ ఇంగ్లీష్ మీడి యం పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలి తాలలో అనంతపురం టౌన్ మరొక్కసారి విజయకే తనం ఎగురవేసింది అందులో 594 మార్కులతో ఎం పల్లవి 591 మార్కులతో పి హఫ్సా 588 మార్కులతో యు నవ వర్షిత ఎస్ ఎస్ కాశిస్తాజ్ మొదటి మూడు స్థానాలలో నిలిచారు. వీరిని ప్రిన్సిపల్ సుజాత కరస్పాండెంట్ అందరూ సన్మానిం చడం జరిగింది అంతేకాకుండా 45 మందికి విద్యార్థులకు 500 మార్కులు పైన రావటం నూటికి నూరు శాతం మార్కులతో ఈసారి సెయింట్ అగస్టీన్ పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

## పదవ తరగతి ఫలితాలలో విద్యార్థి కౌశిక్ ప్రతిభ



కదిరిటౌన్, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో గాండ్లపెంట మండలం గుండెవాండ్లపల్లి గ్రామానికి చెందిన కదిరి త్యాగరాజు, కదిరి సుధారాణి ల కుమారుడు కదిరి కౌశిక్ ప్రతిభ చాటారు. హిందూపురం సమీపం లోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతూ.. పరీక్షల్లో 444 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ స్కూల్లోని చదువుతూ మంచి ప్రతిభ చాటిన విద్యార్థి కౌశిక్ కు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభినందనలు తెలియజేశారు.

## వైద్య ఆరోగ్యశాఖలో ఎంపీహెచ్‌ఏ మెల్ నియామకం సజావుగా నిర్వహించాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖ తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో. వైద్య ఆరోగ్య శాఖ లో ఎం పి హెచ్ ఎ మెల్ రివైజ్డ్ రీడిప్లాయ్మెంట్ పారదర్శకంగా నిర్వహించాలనీ వైద్య ఆరోగ్యశాఖ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ కోరారు. ఈ మేరకు వారు గురువారం శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎం అండ్ హెచ్ ఓ ఫిరోజ్ బేగం కు వినతి పత్రం అందజేశారు. రీడిప్లాయ్మెంట్ యందు మలేరియా సబ్ యూనిట్ లకు కూడా ఎం పీ హెచ్ ఏ మేల్ లను కేటాయించవలసిందిగా కోరారు. రీడిప్లాయ్మెంట్ లో భాగంగా కేటాయించు స్థానాలను కౌన్సిలింగ్ కు రెండు రోజులు ముందు ప్రకటించాలని కోరారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎంపీ హెచ్ ఏ కౌన్సిలింగ్ మెరిట్ లిస్ట్ ను ప్రదర్శించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఎఫ్ ఆర్ ఎస్ అమలు లో సాంకేతిక సమస్యలు దృష్ట్యా , ఉద్యోగులు ఫీల్డ్ విజిట్ వెళ్ళినపుడు 20-30 కిలోమీటర్లు దూరం నుంచి తిరిగి వచ్చి వారి యొక్క లొకేషన్ లో ఎఫ్ ఆర్ ఎస్ వేయాలంటే సమయాభావం తో వేయలేకపోతున్నామని, పని ఒత్తిడి వలన ఉద్యోగులు తీవ్ర మానసిక వేదనకు గురువుతున్నారనీ, కావున క్షేత్రస్థాయి సిబ్బందికి ఎఫ్ ఆర్ ఎస్ మినహాయింపు/వెసలుబాటు కల్పించాలనీ, ఎంపీహెచ్‌ఏ కౌన్సిలింగ్ విషయము పైన మీరు తగు చర్యలు చేపట్టి పారదర్శికంగా నిర్వహించి సజావు గా జరిగేటట్లు చూడాలని కోరారు ఈ సందర్భంగా తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు .రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్ర రెడ్డి. శ్రీనివాస రెడ్డి, దేసే నాయక్, మారుతి తదితరులు డిమాండ్ చేశారు.

## రంగనాథ్ కు ఉత్తమ పంచాయతీ సెక్రెటరీ అవార్డు



అగళి మేజర్ న్యూస్: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం 2025 పురస్కరించుకొని పుట్టపర్తి కలెక్టరేట్ ఆఫీస్ లో గురువారం జాయింట్ కలెక్టర్ అభిషేక్ చేతులమీదుగా అగళి పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ కు ఉత్తమ పనితీరు కనబరచినందుకు ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్నారు. ఇంటి పన్నుల వసూలలోను, ప్రభుత్వ సేవలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువచేసి మండల ప్రజల మన్ననలు పొంది ఉత్తమ సేవలు అందించినందుకు ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు రంగనాథ్ తెలిపారు.

## చందన అలంకరణలో చెన్న కేశవుడు



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవస్వామిని చైత్రమాసం బహుళ ఏకాదశి సందర్భంగా చందన అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. గురువారం ఉదయం చెన్నకేశవ స్వామికి వివిధ పూలతో పాటు తులసీఆకులతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకునిపూజలు చేయించారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డీఎల్పిఓ అంజనప్ప

కదిరి, మేజర్ న్యూస్ : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఉత్తమ సేవలు అందించిన పంచాయ తీరాజ్ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కదిరి అంజన్నప్ప డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలందించడంపై జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా సేవా పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. పురస్కారం అందుకున్న డిఎల్ పి ఓకు డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.



## ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘునాథ గుప్తా నేతృత్వంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి ఆధ్వర్యంలో ఘనంగా గ్రామపంచాయతీ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపీడి రమేష్ బాబు విచ్చేసి గాంధీజీ చిత్ర పటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అని, పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత, పాటించాలని, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మిం చుకొని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలను కోరారు. ఎంపీటీసీ లు భాస్కర్ రెడ్డి, కొనపల్లి నరసింహారెడ్డి, ఏవో రామకృష్ణ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హిందువులపై ఉగ్ర దాడి హేయమైన చర్య



పామిడి, మేజర్ న్యూస్ :జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో హిందువుల పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి హేయమైన చర్య అని జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులు దాడులకు నిరసనగా పామిడి పట్టణంలో బుధవారం రాత్రి జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ... 28 మందిని హతమార్చిన ఉగ్రవాదులను నడి రోడ్డుపై ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మృతుల పట్ల మూడు రోజులు సంతాప దినాలు జరపాలన్నారు. ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శరత్, మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి, మండల కార్యదర్శి లాల్ స్వామి, వేణుగోపాల్, జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము, అనిల్, కొట్టాల సూర్య, సిద్దయ్య, ఖాజావలి, వడ్డే రామాంజి, లాయర్ సతీష్, కత్రిమల సుబ్బు, బిజెపి నాయకురాలు లక్ష్మీదేవి, లక్ష్మణ్, కుమారు, పురుషోత్తం, శివ అభిరామ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కనకదాస ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షురాలు ఆర్వేటి పద్మావతి, ప్రధాన కార్యదర్శి మంగళ కుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసులు గురువారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 500 మార్కులు పైబడి, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 550 మార్కులు పైబడి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రభుత్వ విద్యార్థులు 850, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు 420, ద్వితీయ సంవత్సరం ప్రభుత్వ విద్యార్థులు 850, ప్రైవేట్ విద్యార్థులు 900 మార్కులు ఆ పైబడి సాధించిన వారు అర్హులన్నారు. మే 5వ తేదీ లోపు కురబ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు పద్మావతి, కనకదాస కల్యాణ మంటపం గుత్తి రోడ్డు అనంతపురం చిరునామాకు పంపించాలన్నారు.

## రామగిరి మండల టాపరుగా పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థి... ప్రిన్సిపాల్



రామగిరి మేజర్ న్యూస్: ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో రామగిరి మండలంలో మండల టాపర్ గా పేరూరు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థి హరినాథ్ 586 మార్కులతో మొదటి స్థానంలో నిలిచినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలియజేశారు. పేరూరు గురుకుల పాఠశాల నుంచి 71 మంది పరీక్షను రాయగా 67 మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. మండల టాపర్ గా నిలిచిన విద్యార్థి హరినాథ్‌ను ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిపక్కన గల అన్నక్యాంటీన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి గురువారం ప్రారంభమైనట్లు టూటౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. మృతునికి 60 నుంచి 65సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని, మృతుని ఆచూకి తెలిసిన సమాచారం ఇవ్వాలన్నారు. 9440796831, 9494816259, 9849648216 నంబర్లకు సమాచారం అందించాలని సీఐ తెలిపారు.

## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురంలో ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ లో 153 మంది హజ్ యాత్రికుల కోసం ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం వాక్సినేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిరాయతి గౌస్ మోహిద్దీన్, డి ఎం హెచ్ ఓ దేవి, డిఎం డబ్ల్యు ఓ రామ సుబ్బారెడ్డి, హజ్ కమిటీ జిల్లా కన్వీనర్ ముస్తాక్ మౌలానా, ముఫ్తీ ముదస్సిర్, హజ్ కమిటీ అధికారులు, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు తాజ్, డిస్కో బాబు, కలందర్ మరియు మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హజ్ యాత్రకు వెళ్తున్న వారికి వ్యాక్సినేషన్ నిర్వహించారు. యాత్రకు వెళ్లే వారికి తప్పనిసరిగా వ్యాక్సినేషన్ చేయడం ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహిస్తోందని తెలిపారు.

## ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతి రాజ్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏవో సూర్య నారాయణ, నవీన్ కుమార్ తో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## తాగు, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి సర్పంచ్ చొరవ



గోరంట్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని 4వ వార్డులో నెలకొన్న త్రాగు, డ్రైనేజి సమస్యలు పరిష్కరించడానికి సర్పంచ్ సరోజ నాగేనాయక్ చొరవ చూపారు. రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాలు మేరకు 4వ వార్డ్ లో స్థానిక టీడీపీ నాయకులు వార్డ్ లో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు తెలుసుకొని పంచాయతి సర్పంచ్ సరోజ నాగేనాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అయన స్పందించి వార్డు లో పర్యటన చేసి సమస్యల పరిశీలించారు. రేపటి నుండి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేనాయక్, మాజీ కో అప్షన్ మెంబెర్ అజుముతుల్లా, మాజీ డీలర్ వృషభ దేవుడు, చాంద్ బాషా, మాభాష, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

## మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి పర్యటన వాయిదా..



మడకశిర, మేజర్ న్యూస్ : నేడు శుక్రవారం మడకశిరకు రాష్ట్ర రోడ్డు రవాణా, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి రాక వాయిదా పడిందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వ్యక్తిగత పిఏ రవికుమార్ తెలిపారు. రేపు శనివారం మంత్రి మడకశిరకు వచ్చి ఆయన పట్టణంలోని ఇండోర్ స్టేడియం ప్రారంభం, మడకశిరకు ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన బస్ లను ప్రారంభిస్తారన్నారు. అంబేద్కర్ , జగ్జీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటుకు శంకుస్థాపన చేయిస్తారన్నారు.మడకశిర ఆర్టీసీ డిపోను సందర్శించడం జరుగుతుందన్నారు. అనంతరం మ డకశిర పట్టణంలోని మధుగిరి రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొంటారని ఎమ్మెల్యే పి ఏ రవికుమార్ తెలిపారు.

## రాచానుపల్లిలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దివస్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దివాస్ ను సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు హాజరయ్యారు. తొలుత మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు మాట్లాడుతూ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే... ప్రజలు సహకారం ఎంత అవసరమని.... ప్రజలందరూ సకాలంలో పనులు చెల్లించి... పంచాయతీలను అభివృద్ధిలో ను ముందంజలో నడిపించడానికి సహకారం అందించాలని కోరారు. పంచాయతీలో ఏ సమస్యలు ఉన్న.. స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం



పంచాయతీలో ఉత్తమ పనితీరు కనబరిచిన పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులకు మెమొంటోలు, బహుమతులు అందజేసి సన్మానించారు. పాఠశాల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ,గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్‌లో ప్రమాద జీవిత బీమా మేళా

### - పదిమంది కి సొంత నిధులతో బీమా అందించిన పరిగి ఎంఈఓ లక్ష్మీదేవి

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం ప్రమాద జీవిత బీమా మేళ లో భాగంగా పరిగి ఎంఈఓ లక్ష్మీదేవి కార్యాలయానికి విచ్చేసి తమ సిబ్బంది పదిమందికి సొంత డబ్బులతో ప్రమాద జీవిత బీమాను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తన సిబ్బందికి ఏమైనా ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి చేదోడుగా ఉంటుందని, ఆర్థిక భరోసా కల్పించిన వారమవుతామని డబ్బు రూపంలో కాకుండా ఇలా ఇన్సూరెన్స్ రూపంలో ఇవ్వాలని చాలా రోజుల నుంచి ఆలోచిస్తున్న సందర్భంలో పోస్ట్ ఆఫీస్ లో ఉన్న స్కీమ్ ల గురించి తెలుసుకొని,ఈ ఇన్సూరెన్స్ ను అందించడం జరిగిందని ఇలా కల్పించినందుకు నాకు చాలా సంతోషం కలిగిందని ఆమె తెలియజేసినారు. ఈ సందర్భంగా హెడ్ పోస్ట్ మాస్టర్ మార్కండేయ మాట్లాడుతూ ఇప్పటికే ఈ స్కీం కింద ఐదు మందికి 50 లక్షల రూపాయలు వరుకు అందజేసినామని తెలియజేసినారు. ఒక్క సంవత్సరానికి తక్కువ ప్రీమియం అనగా 550 రూపాయలు 750



రూపాయలకే 10 లక్షలు , 15 లక్షల వరకు ప్రమాద జీవిత భీమా అందించడం జరుగుతుందని తెలియజేశారు. దాతలు ఎవరైనా ఉంటే ఇలాంటి స్కీమును తన దగ్గర పని చేసే వారికి కానీ తన కుటుంబంలోని వారికి కానీ అందజేయాలని పోస్టుమాస్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ వేణుగోపాల్, పోస్టుమాన్ రాజ్ కుమార్ , తపాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అల్లుగుండు గ్రామంలో వైద్య సిబ్బంది గురువారం క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఇందులో భాగంగా గ్రామంలో వైద్య సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించి, క్షయ వ్యాధి పట్ల ప్రజలను చైతన్య పరిచారు. పలువురు మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటూ వ్యాధిని, రెండు వారాలకు మించిన జ్వరం, బరువు తగ్గడం, ఆయాసం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించు కొని తగు జాగ్రత్తలు పొందాలన్నారు..వ్యాధి సోకిన వ్యక్తి తిరిగిన పరిస రాలలో తగ్గినా, తుమ్మిన ఇతరులకు ఈ వ్యాధి వెంటనే సోకుతుందని, ఈ లక్షణాలు కనబడిన వెంటనే ఆశా సిబ్బంది ద్వారా ప్రాథమిక కేంద్రంలో ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు పాటు ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాధి నిర్ధారక వ్యక్తి తుమ్మినప్పుడు,సంచరించే టప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత తో అనారోగ్యం సంభవించద అన్నారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ రామచంద్రారెడ్డి, తనకల్లు టీబి సూపర్వైజర్ అక్కయ్య, పీహెచ్సీ సూపర్వైజర్ సుధాకర్, ఏఎన్ఎం షరీఫా, హెల్త్ అసిస్టెంట్లు సూర్య నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆశా కార్యకర్తలు మాబు జాన్, నారాయణమ్మ, విజ యమ్మ, గంగులమ్మ,, ఉమాదేవి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్‌లో మెరిసిన మడకశిర ఆణిముత్యం..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో హిందూపురం రోడ్డు నందు నివాసముంటున్న మీసేవ నిర్వాహకులు మురళి,సుజాతల కుమారుడు డి,ఎం,జతిన్ అను విద్యార్థి దేశవ్యాప్తంగా నిర్వహించిన జే,ఈ,ఈ, మెయిన్ లో 99.0516850.మార్కులను సాధించి దేశవ్యాప్తంగా1931వ ర్యాంకును సొంతం చేసుకున్నాడు.ఈ విద్యార్థి తెలంగాణ రాష్ట్రమైన హైదరాబాద్ నందు ఇంటర్మీడియట్ సెకండియర్ ప్రైవేట్ కాలేజీ నందు చదువుతున్నాడు ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన జేఈఈ మెయిన్ నందు 99.0516850. మార్కులు సాధించి అత్యంత ప్రతిభ చూపి1931 సాధించడంతో మడకశిర ప్రాంతంలోని ప్రజలు పలు రకాల వ్యాపార సంస్థలకు సంబంధించిన వారు ఒక ఓసీ, విద్యార్థి దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్ లో ర్యాంకు సాధించడంపట్ల విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ..నా కుటుంబ సభ్యులు , నా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి పట్టుదలతో చదివినందుకు నా కష్టానికి ఫలితం దక్కిందని అంతేకాకుండా నన్ను ప్రోత్సహించిన నా తల్లిదండ్రులకు ఎప్పటికి రుణపడి ఉంటానని విద్యార్థి ఆనందం వ్యక్తం చేశారు.

## శాంతియుత నిరసన ర్యాలీ వాయిదా..



కదిరి టౌన్, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పెహల్గం ప్రాంతంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపంగా శుక్రవారం కదిరి పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ చట్టం కు వ్యతిరేకంగా శాంతి యుద ర్యాలీని వాయిదా వేస్తున్నట్లు వక్ఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సయ్యద్ సమీవుల్లా మౌలానా విలేకరుల సమావేశంలో తెలిపారు. గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి గర్హనీయమని, ఈ దాడి అమానుషమని మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. వారికి భగవంతుడు గుండె ధైర్యాన్ని ప్రసాదించాలని తెలిపారు. సంతాప సూచికంగా శుక్రవారం జరగాల్సిన ర్యాలీని వాయిదా వేస్తున్నామని పేర్కొన్నారు. ఆల్ ఇండియా ముస్లిం లా పర్సనల్ బోర్డు కూడా 23 24 25 తేదీలను సంతాప దినాలుగా ప్రకటించి వక్ఫ్ వ్యతిరేకంగా రూపొందించిన ఉద్యమ కార్యాచరణను కూడా మూడు రోజులపాటు దేశవ్యాప్తంగా ఆపివేస్తున్నట్లు ప్రకటించిందని వివరించారు. పట్టణంలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీ తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. సమావేశంలో ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన రెయిన్బో విద్యార్థులు










ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి తమ సత్తా చాటారు. తమ పాఠశాలలో చదువుతున్న, లయశ్రీ 596 మార్కులతో మొదట స్థానం, వైష్ణవి 587 రెండవ స్థానాన్ని, తేజస్విని 585 మూడో స్థానాన్ని దక్కించుకు న్నారని పాఠశాల కరస్పాండెంట్ జయ సింహా రెడ్డి తెలిపారు. అత్యుత్తమ మార్కుల సాధించిన ఆ విద్యార్థినులను కరస్పాండెంట్ అభినందించారు. అలాగే500 మార్కులను సాధించిన 27 మంది మా విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి, పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తల్లిదం డ్రులు ఆశించిన స్థాయిలో విద్యార్థిని, విద్యార్థులకు, చక్కని క్రమశిక్షణ, రక్షణ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సులు వుగా అర్థమయ్యే రీతిలో తమ పాఠశాల లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

## ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న పొందిన కార్యదర్శి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : జాతీయ పంచాయ తీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అల్లు గుండు కార్యదర్శి విజయ్ పారిశుద్ధ్య పరిశుభ్రత, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ నిర్వహణలో జిల్లా స్థాయి ఉత్తమ కార్యదర్శిగా అవార్డు లభించింది. శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ చేతుల మీదుగా పుట్టపర్తి లో గురువారం కార్యదర్శి విజయ్ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతకు మండల స్థాయి అధికారులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు. డి ఎల్ పి ఓ అంజినప్ప, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.




# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

### -హాజరైన ప్రకృతి వ్యవసాయ అధికారులు,ఆమిదాల గొంది యూనిట్ సిబ్బంది.రైతులు, మహిళలు

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమీదాల గొంది, హెచ్ఆర్ పాల్యం, రామగిరి గ్రామాలలో గురువారం ప్రకృతి వ్యవసాయ అధికారులు సిబ్బందితో కలిసి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం గురించి వారు నినాదాలు చేస్తూ, గ్రామాలలో నడిచారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అదేవిధంగా ఏటీఎం మోడల్,,ఏ , గ్రేడ్ మోడల్, పిఎండిఎస్ ల గురించి వారు క్షుణ్ణంగా రైతులకు వివరిస్తూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన అధిక లాభం పొందడమే కాకుండా మెరుగైన ఆరోగ్యాన్ని ప్రజలకు అందించవచ్చునని వారు తెలిపారు. గ్రామాలలోని ప్రతి మహిళ ఇంటి వద్ద కిచెన్ గార్డెన్, సూర్య మండలం ద్వారా ఆకుకూరలు కూరగాయలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించి, వాటిని ఆహారంగా తీసుకోవాలని తద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని వారు మహిళలకు సూచించారు. అనంతరం కే ఏ పి పైన వారు ఈ సమావేశంలో చర్చించారు. ప్రకృతి వ్యవసాయంలో



మెరుగైన ప్రదర్శన చేసిన రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.. ఈ ర్యాలీ ద్వారా గ్రామస్తులలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించడానికి సాధ్యమైనదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎంటిఎల్ రమేష్ , యూనిట్ ఇంచార్జ్ మంజునాథ్,వెలుగు సీసీ భద్రస్వామి, విఓ ఏ సత్యనారాయణ, డి.ఎం.ఎం.టి.ఎస్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగ సిబ్బంది, కమ్యూనికేషన్ విభాగం నుండి మల్లీశ్వరి, కీర్తన, విఓ లీడర్లు, సంఘ సభ్యులు, ఐసిఆర్పిలు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** నాటు సారా తయారీ, తరలింపు, విక్రయాలను అరికట్టడా నికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవోదయం2 ఓ కార్యక్రమంలో భాగంగా అనంత పురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని గరుగుతాండా, గుడ్డం పల్లి తండాలలో విస్తృత దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ శాఖ అధికా రులు తెలిపారు. ఈ దాడులలో గుడ్డంపల్లి తాండాకు చెందిన రవి నాయక్ అనే వ్యక్తి నుండి 10 లీటర్ల నాటుసారా, 135 లీటర్ల తయారు సిద్ధంగా ఉన్న ద్రావ ణాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిం దని, మేఘావత్ వెంకటేష్ నాయక్ అనే వ్యక్తి నుండి పది లీటర్ల నాటుసారా ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని వీధి పై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. గతం లో కేసులు నమోదై పరారీలో ఉన్న తులసీ నాయక్, చంద్ర నాయక్, శంకర్ నాయకులను అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామా



లలో నాటు తయారీ, వినియోగం వలన ఏర్పడే దుష్పరిణా మాలపై ప్రజలకు అవగాహన కార్యక్ర మం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనంత పురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీరామ్, పుట్టపర్తి ఈఎస్టిఎఫ్ ఇన్స్పెక్టర్, సికేపల్లి, పుట్టపర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, ధర్మవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి, సబ్ ఇన్స్పెక్టర్లు చాంద్బాషా, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## పదిలో 591 మార్కులు సాధించిన రైతు బిడ్డ రక్షితకు ఘన సన్మానం


లేపాక్షి, మేజర్ న్యూస్:లేపాక్షి మండల పరిధిలో శిరివరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసిన రక్షిత లేపాక్షి మండలం లో మొదటి స్థానం లో మార్కులు సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమం లో గురువారం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలో రక్షిత కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా లోనే 2వ ర్యాంకు సాధించి అత్యున్నత విద్యా సంస్థ అయిన ఐఐటి ఇడుపులపాయ రక్షిత కు వచ్చి న మార్కులు హిందూ పురం లో ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలో రాలేదని, రక్షిత ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఒక వజ్రం లాగా మెరిసిందని, విజయం సాధించా లంటే పట్టుదలతో చదవాలని, రక్షిత కు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొ న్నారు. టిడిపి నాయ కులు మాట్లాడుతూ శిరివరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మెరుగుపడటం చాల సంతోషమని, ఇదేవిధంగా రాబోవు విద్యార్థులకు కూడా ఎక్కువ మార్కులు సాధించే విధంగా చూడాలని పేర్కొ న్నారు. నాయకుల ఆధ్వర్యంలో రక్షితకు అభినందనలు



తెలిపారు. తరువాత స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ నరసింహ మూర్తి ఆధ్వర్యంలో 500కు పైగా మార్కు లు తెచ్చుకున్న విద్యార్థులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. తరువాత శిరివరం పుర వీధుల్లో గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం , పంచాయతీ సర్పంచ్ నేత్రావతి, టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ క్రిష్టప్ప, దత్తాత్రేయ, ఎంపీటీసీ మంజునాథ్, నరసింహమూర్తి, రామకృష్ణప్ప, ఆవుల రెడ్డి, మూర్తి, బాబా ఫక్రుద్దీన్, విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమిషనర్‌పై చర్యలు తీసుకోండి..

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన కార్యదర్శి తలమర్ల సంజీవరెడ్డి కోరారు. ఆయన గురువారం పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో గల స్నేహలత ఫౌండేషన్ సంస్థ కార్యాలయంలో విలేకరులతో మాట్లా తూ గత వారం రోజులుగా అనేక వార్తాపత్రికల్లో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ అవినీతిపై చాలా కథనాలు వెలువడిన అనేకసార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసిన ఆయన పైన ఏ విధమైన చర్యలు తీసుకోలేదనీ శ్రీ సత్యసాయిబాబా 100. జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించాలని తలపెట్టిన కార్యక్రమాలలో సైతం ఇలాంటి అవినీతికి పాల్పడితే దీనివలన పుట్టపర్తి ప్రజానీకం నష్టపోవడమే కాక సత్య సాయిబాబా బాబా భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉంటాయని తెలిపారు. ఇటువంటి అవినీతి అధికారిని కూటమి ప్రభుత్వం సమర్థించడం శోచనీమని ,



ఉపయోగించే మోటర్ అవినీతికి పాల్పడినట్లు

మున్సిపల్ కమిషనర్ పై త్వరలోనే కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అప్పటికి చర్యలు తీసుకోకపోతే ఈ నెల 28 సోమవారం రాష్ట్ర రాజధాని అమరావతి లోని రాష్ట్ర పురపాలక సంఘ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక సంఘ ప్రధాన కార్యదర్శి వి వసంత కుమార్ ని కలిసి ఫిర్యాదు చేస్తామని తలమర్ల సంజీవరెడ్డి తెలిపారు. పురపాలక సంఘానికి సంబంధించి డస్ట్ బిన్లు నీటి సరఫరాకు ల కొనుగోలు లో మున్సిపల్ కమిషనర్ తమ వద్ద సమాచారం ఉందని ఆయన తెలియజేశారు.

# స్వచ్ఛతలో శ్రీ సత్యసాయి జిల్లాకు అవార్డు రావడం హర్షనీయం..

**– జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్...**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం చేయడానికి కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లాకు స్వచ్ఛ ఆంధ్ర అమలులో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో అవార్డు దక్కడం ఎంతో హర్షనీయమని పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి



కోసం తప్పనిసరిగా గ్రామ సభలను జరపాలని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం, బాధ్యత మనం దరిపై ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ తరపున పన్నులు మరియు ఇతర వసూలు 80 శాతం చేసినందుకు, ఓడిఎఫ్ 100%, పంచాయతీ పోర్టల్‌లో పరిపాలనపరమైన విషయాలు ఇతర వివరాలు 100% నమోదు చేసినం దుకు గాను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో పురోగతి సాధించినందుకు కృషిచేసిన సంబంధిత శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా పలువురు డివిజనల్ పంచాయతీ అధికారులు, ఉప మండల అభివృద్ధి అధికారులు 18 మంది పంచాయతీ కార్యదర్శులు, జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయం ఉద్యోగ సిబ్బంది తదితరులను జాయింట్ కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజనల్ పంచాయతీ అధికారి శివకుమారి, కదిరి డిఎల్డిఓ అంజనప్ప, బుక్కపట్నం ఉప మండల అభివృద్ధి అధికారి అశోక్ కుమార్ రెడ్డి, బత్తలపల్లి కృష్ణప్ప తాడిమర్రి విజయ శేఖర నాయుడు ఆగలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**– అనంత మండల టాపర్‌గా వి.తరణి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : 2024-2025 విద్య సంవత్సరంలో నిన్నటి దినమా వెల్లడైన పది ఫలితల్లో అనంతపురం మండలం పాపంపేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి వి. తరణి 570 మార్కులు సాధించిన మండల టాపర్ నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయి తినిపించి తమ ఆనందాన్ని ఉపాధ్యాయులతో పంచుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ పట్టుదలతో మార్కులు సాధించి పాఠశాల పేరును, ఉపాధ్యాయుల పేరును కీర్తించే విధంగా కృషి చేసిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. తరణితో పాటు ఇతర విద్యార్థులు కూడా సాధించిన అదిలాఖనం 567, వి. మంజుల 562, అబిదా 553, కే.శ్రావణి 551, ఇందుమతి 545, వి.కార్తీక్ 537 సాధించారని తెలిపారు.

## పంచాయితీ రాజ్ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వెంకటాంపల్లి సర్పంచ్



నార్పల,మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు అమరావతిలో నిర్వహించారు.ఈ వేడుకలలో నార్పల మండలం వెంకటాంపల్లి గ్రామ సర్పంచ్ సొంపల్లి లక్ష్మీదేవి పాల్గొన్నారు.ప్రభుత్వ ఆహ్వానం మేరకు సర్పంచ్ లక్ష్మిదేవీ తో పాటు నార్పల ఈఓఆర్డీ శైలజా రాణి ,మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామలకు ఆహ్వానం అందినట్లు తెలియజేశారు.వెంకటాంపల్లి పంచాయితీలో తాగునీరు, పారిశుద్ధ్యం,ఇంటి పన్నుల వసూలు లో మెరుగైన ఫలితాలు సాధించినందుకు వారికి ఈ గౌరవం దక్కింది.ఈ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ రాష్ట్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడిలో
# భారతీయుల మరణం బాధాకరం

**– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి**

మడకశిర, మేజర్ న్యూస్ :జమ్మూకాశ్మీర్ లోని పహల్గాలో జరిగిన ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరా రెడ్డి తెలిపారు. దేశ రాజధాని. ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన గురువారం కాంగ్రెస్ అత్యవసర భేటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు. తొలుతగా పహల్గాలో ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి మృతి పట్ల మౌనం పాటించి నివాళులు అర్పించి, సంతాపం తెలిపారు..ఈ సందర్భంగా ఢిల్లీ లో మీడియా సమావేశంలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ,జమ్మూకాశ్మీర్ లోని పహల్గా దాడి ఎంతో దారుణమని, దురదృష్టకరమ్మన్నారు. ఏది ఏమైనను ఉగ్రవాదులుపై పోరాటం చేసేందుకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుం దన్నారు. ఐక్యగా కలసికట్టుగా కాంగ్రెస్ పార్టీ తమవంతు బాధ్యతగా అన్నివిధాలుగా పోరాటానికి సిద్ధంగా ఉందని రఘువీరారెడ్డి తెలిపారు.



## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం స్థానిక ఎంపీపీ దాసరి సునీత అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందితేనే రాష్ట్రాలు, దేశము మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల సాధ్యమైందని ఆమె కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామపంచాయతీలు అభివృద్ధి బాటలో నడవాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఎక్కువ నిధులను కేటాయించారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటికోసం నిధులను మన సీఎం చంద్రబాబు నాయుడు తో మంజూరు చేయించుకుని గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, ఏ పి ఓ సుజాత, ఎంపిటిసిలు వెలుగు సిబ్బంది ,మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం ఆవరణలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలను గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నరసింహ మూర్తి మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ను అనుసరించి ప్రతి ఏటా ఏప్రిల్ 24వ తేదీన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న నిమయ నిభందనలకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆనంద్ కుమార్, సర్పంచ్ లు అదినారాయణ, అశ్వర్థ నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



## ఉచిత ఆన్లైన్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి..

**– మంత్రి యస్. సవిత**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డిఎస్సి రాస్తున్న ప్రతి విద్యార్థి ఆన్లైన్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత , జౌళీ శాఖ మంత్రి ఎస్ సవిత సూచించారు. విజయవాడలోని కార్యాలయంలో ఆన్లైన్ శిక్షణ తరగతులను మంత్రి ఎస్ సవిత , ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ సత్యనారాయణ , డైరెక్టర్ బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ ఏ మల్లికార్జున ప్రారంభించారు. అనంతపురం నగరంలోని బిసి స్టడీ సర్కిల్ ఆన్లైన్ శిక్షణ తరగతులను లైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఆన్లైన్ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటూ , ఉద్యోగాలు సంపాదించాలన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల దీటుగా స్టడీ సర్కిల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం డైరెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ సుమన జయంతి , బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి విద్యార్థులకు ఆప్ ఎలా ఇన్స్టాల్ చేసుకోవాలో సూచించారు. ప్రతి ఒక్కరూ శిక్షణా తరగతులను ప్రణాళికబద్ధంగా చూసుకుంటూ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి అనంత కీర్తిని నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో బిసి స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత సేవ లక్ష్యాలను సాధించినందుకు కలెక్టరు చే అవార్డులు



తాడిమర్రి, మేజర్ న్యూస్ బీ తాడిమర్రి మండలంలో స్వచ్ఛత సేవ కార్యక్రమాలను నూటికి నూరు శాతం అమలుపరిచి లక్ష్యాలను సాధించడంతో జిల్లా కలెక్టర్ నుంచి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అవార్డులు జిల్లా కలెక్టర్ నుంచి అందుకున్నారు అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛత సేవా చెత్తను సేకరించడం ఇంటి పన్ను వసూలు చేయడం ప్రభుత్వం ఉద్దేశించిన కార్యక్రమాలను అమలు చేయడంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ చేతన్ అభినందించి అవార్డులు అందజేశారు పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది డిప్యూటీ ఎంపీడీవో విజయ శేఖర్ నాయుడు కు నిడిగల్లు పంచాయతీ కార్యదర్శి మంజుభాయ్ తాడిమర్రి పంచాయతీ కార్యదర్శి రిజ్వానా బేగం ,ఆత్మకూరు పంచాయతీ కార్యదర్శి చంద్రకళ కు కలెక్టర్ అవార్డులు అందజేశారు ఈ సందర్భంగా తాడిమర్రి మండలం నకు నాలుగు అవార్డులు రావడం హర్షినియమని ఎంపీడీవో రంగారావు అభినందించారు అలాగే మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అవార్డు అందుకున్న వారికి అభినందనలు తెలియజేశారు

## గ్రామాభివృద్ధి దేశ ప్రగతి

### – గోనుగుంట్ల భూషణ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఉమ్మడి అనంతపురం జిల్లా



తాడిమర్రి మేజర్, న్యూస్: గ్రామభివృద్దే దేశ ప్రగతికి నిర్దేశాలని పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతి రాజ్ వ్యవస్థని జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసి 15 ఫైనాన్స్ రూ. 7500 కోట్లు నిధులను దారి మళ్లించి అస్తవ్యస్థం చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో పంచాయతీలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ గ్రామాల అభివృద్ధికి 15 ఫైనాన్స్ నిధులు క్రమం తప్పకుండా విడుదల చేయడమే కాకుండా వచ్చే మూడు సంవత్సరాలలో గ్రామాలలో ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీటికి ప్రణాళికలు తయారు చేస్తున్నారరు. ఉపాధి హామీ నిధులు 2400 కోట్లతో గ్రామాలలో సిసి రోడ్లు, లింక్ రోడ్లు, మురుగు కాలవలు, బీటీ రోడ్లు, గొర్రెలు,మేకలు, పశువులకు నీటి తొట్టెలు, గోకులం షెడ్లు, గొర్రెల షెడ్లు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద హార్టికల్చర్ మామిడి,చీని, దానిమ్మ, రేగు నేరడి 100% రాయితీతో ఇస్తున్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు 50% రాయితీతో ఇస్తూ డ్రిప్పు, స్ప్రింకర్లు విరివిరిగా ఇస్తూ రైతాగానికి అనునిత్యం ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ ధన్యవాదాలు తెలిపారు.

## మే 11న ఆర్డిటి సెట్ పరీక్షకు దరఖాస్తులు చేసుకోండి

అగళి మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షలో 500 పైబడి మార్కులు పొందిన అగళి, రొ ళ్ల మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు మే నెల 11వ తేదీన హిందూపురంలో నిర్వహించే ఆర్ డి టి సెట్ పరీక్షలకు రొ ళ్ల ఆర్డిటి ఆఫీస్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఏరియా కోఆర్డినేటర్ ఓబులేష్ తెలిపారు. 6 సంవత్సరాల పాటు కార్పొరేట్ కాలేజీలో విద్య కొనసాగించేందుకు ఆర్డిటి సంస్థ గొప్ప అవకాశం కల్పిస్తుందన్నారు.నేటి నుంచి రోళ్ల ఆఫీసులో ఉదయం 10 గంటల నుంచి అప్లికేషన్స్ ఇవ్వబడునున్నారు. విద్యార్థులు ఆఫీసుకు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పదవ తరగతి మార్కుల లిస్టు, రెండు ఫోటోలతో, తల్లి గాని తండ్రి గాని వచ్చి దరఖాస్తులు పూర్తిచేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## టెర్రరిస్టులకు మతం లేదనడం ఆ వాస్తవం

### – బిజెపి నాయకుడు వేణుగోపాలరావు ఫైర్..?




హిందూపురం మేజర్ న్యూస్: – పట్టణంలో దివ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత , కర్ణాటక బెంగళూరు హైకోర్టు అడ్వకేట్, బిజెపి సీనియర్ నాయకులు పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఉగ్రవాదాన్ని అంతమొంచి ఉగ్రవాదులను వెంటనే ఎన్కౌంటర్ చేయాలంటూ కాశ్మీర్ లో హిందువులపై ఉగ్రవాదుల దాడి ఘటనకు తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసిస్తు అశువులు బాసిన హిందువుల ఆత్మకు శాంతి కలగాలని పట్టణంలో చిన్న మార్కెట్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేసి.జైశ్రీరామ్ , పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు పరిగి వేణుగోపాల రావు మాట్లాడుతూ కాశ్మీర్ ప్రాంతంలో హిందువులపై జరిగిన టెర్రరిస్టుల దాడి అమానుషం ప్రపంచంలో ఎక్కడ జరిగిన విధంగా హిందువులపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ టెర్రరిజానికి మతం లేదనడం వాస్తవం కాదు టెర్రరిజానికి మతం ఉంది కాబట్టే పక్క ప్లాన్ గా హిందువులనే టార్గెట్ చేసి చంపడం చాలా బాధాకరమంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ర్యాలీలో హిందూ ఐక్యవేదిక సంఘాలతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## అంగన్వాడీ పోస్టుకు ఎంపికైన దళిత మహిళకు పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అంగన్వాడీ ఆయా పోస్టుకు ఎంపికైన ఆత్మకూరు మండలం కుర్లపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ఆయా పోస్ట్ కు ఎంపికైన దళిత మహిళకు.. అన్ని సర్టిఫికెట్లు ఉన్నాయని... వెంటనే పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వాలని ఐసిడిఎస్ పిడి నాగమణికు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కుర్లపల్లి గ్రామానికి చెందిన శివయ్య భార్య తేజ గ్రామంలోని అంగన్వాడీ ఆయా పోస్టుకు దరఖాస్తు .. చేసుకొని... అన్ని అన్ని ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరై పోస్టుకు కూడా ఎంపికైందన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన కొందరు తేజ స్థానికంగా నివాసం లేదని ఫిర్యాదు చేయడంతో.. రెవెన్యూ అధికారులు విచారణ జరిపి.. సర్టిఫికెట్లన్నీ స్థానికంగా ఉన్నాయి అని నిర్ధారించారన్నారు. అయినప్పటికీ సిడిపిఓ దళిత మహిళ తేజ కు పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని పిడికి వివరించారు. పిడి స్పందిస్తూ ఈ విషయంపై కలెక్టర్ దృష్టి తీసుకువెళ్లి వెంటనే తేజ అనే మహిళకు ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. మహిళ తేజ పై ఆమెపై వచ్చిన ఆరోపణలు ఎమ్మార్వో తో రిపోర్ట్ తెప్పించుకుని వెంటనే కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరిమెట్ల ఎల్లన్న, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు, ఫోరం నాయకులు బళ్లారి స్వామి, రామచంద్ర, జూనియర్ అడ్వకేట్ అంకె శ్రీనివాసులు,బాధిత మహిళ తేజ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి : రైతుసంఘం



పుట్లూరు,మేజర్ న్యూస్ : పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈమేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో పుట్లూరు మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందించారు.

ఈసందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వీటి రామాంజనేయులు, రైతు సంఘం పుట్లూరు కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, మండల అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ మాట్లాడుతూ గత నెల 22న పుట్లూరు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు అరటి, దానిమ్మ, బొప్పాయి, మొక్కజొన్న తదితర రకాల పంటలు రైతులకు చేతికొచ్చే సమయంలో రైతులు పంటలు నష్టపోయారని తెలియజేశారు.పంటలు నష్టపోయి కొందరు రైతులు ఆత్మహత్యయత్నాలు కూడా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఉత్తిత్తి భరోసా కల్పించడం తప్ప ఇప్పటి వరకు నష్టపోయిన రైతులకు ఒక్కరూపాయి నష్టపరిహారం కూడా అందించలేదని విమర్శించారు.కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం కింద 20 వేల రూపాయలు అందించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్న కుళ్లాయప్ప,చిన్న కృష్ణుడు యాదవ్, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తున్నాం..

### – మరణించిన వారికి అపస్ ప్రగాఢ సానుభూతి..




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిని పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్యాణి, ఎర్రి స్వామిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది మన దేశ ఐక్యత సమగ్రత పై జరిగిన దాడి అన్నారు. అత్యంత బలమైన పదాలతో ఖండిస్తూ శాంతి సమన్వయం ఐక్యతను కాపాడుకోవాలని దేశ పౌరులకు విజ్ఞప్తి చేశారు. ఈ దాడి కి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాయుడు, హర్షవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్, రాజు కుల్లాయప్ప, వరదరాజులు, శంకర్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ కాలనీలో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ



అనంతపురము మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు, తెలుగుదేశం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన సభ్యత్వ కార్డులను తెలుగుదేశం ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలకు గురువారం అందజేశారు. అత్యంత సుందరంగా ఉన్న కార్డులను చూసి కార్యకర్తలు మురిసిపోయారు. పార్టీ పరంగా ఏదయినా పదవి చేపట్టాలన్నా, సభ్యత్వం కార్డు తప్పనిసరిగా ఉండాలని దానితో పాటు రూ .5 లక్షల వరకు ప్రమాద భీమా కూడా కార్యకర్తలకు ఉంటుందని టిడిపి నాయకులు బూత్ కన్వీనర్లు తెలియజేశారు. సభ్యత్వం చేసుకోవడానికి ఇంకా సమయం ఉందని బూత్ కన్వీనర్ల ద్వారా సభ్యత్వాన్ని తీసుకోవచ్చుని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవుకు హరి, సాదిక్ వలి,శోభా,దాదా పీర్ ,బాబు, ధనమూర్తి ,డిష్ గోపాల్ ,రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన వైసిపి రాష్ట్ర పంచాయతీ విభాగం

### కార్యదర్శి బండి కిరణ్ కుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ను గురువారం తాడేపల్లి లోని ఆయన నివాసంలో వైసీపీ రాష్ట్ర పంచాయతీ విభాగం కార్యదర్శిగా ఎన్నికైన అనంతపురం అర్బన్ నియోజకవర్గం చెందిన బండి కిరణ్ కుమార్ మొదటిసారి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా బండి కిరణ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం, రాబోయే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడానికి తన శక్తివంతం లేకుండా కృషి చేస్తానని కిరణ్ కుమార్ తెలియజేశారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని దొరిగల్లు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టిన శివాలయ నిర్మాణానికి గురువారం స్థానిక పాత ఊరికి చెందిన టిడిపి నాయకులు కోట్ల మనోజ్ రూ. 11 వేలు విరాళం అంద జేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దొరిగల్లు గ్రామ ప్రజల సుఖసంతోషాలు, పాడిపంటలతో శాంతి సౌభాగ్యాలతో జీవించాలన్న ఆలోచనతో గ్రామ పెద్దలు చేపట్టిన శివాలయం నిర్మాణానికి తన వంతు సాయం అందించినట్లు మనోజ్ తెలిపారు.

## దళిత రైతు భూమిని ఆక్రమించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు



పెనుకొండ రూరల్ మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లా రోద్దం మండలం ఎం.కొత్తపల్లి గ్రామ పొలం గౌరాజుపల్లి గ్రామానికి చెందిన దళిత చిన్న మల్లప్ప కు 1997లో రెండు ఎకరాల 11 సెంట్లు అసైన్డ్ భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో కూడా ఆ భూమిలో వ్యవసాయం చేశారు. పెద్ద పెద్ద గుంతలు ఉండటంతో ఆరోగ్యం సహకరించగా పంట పెట్టడం మానేశాడు . గత కొద్ది రోజుల క్రితం ఎమ్మార్వో లక్ష్మీనారాయణ పిలిపించి వాళ్లకి 10 సెంట్లు భూమిని వదిలేయ్ అని చెప్పడం చాలా బాధాకరంగా ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. దళిత రైతులు పోట్టకోడుతున్న ప్రజాప్రతినిధులకు సంబంధించిన వ్యక్తులు అధికారులు చిరస్థాయిగా దళిత ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారు ఈ విషయంపై నిరుపేద రైతుల భూములను తెలివితేటలతో ఆక్రమించుకోవాలనుకుంటున్న వారిపై సహకరిస్తున్న వారిపై కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని ఆర్టిఐ వ్యవస్థాపక అధ్యక్షులు గొర్రిపల్లి నారాయణ చిన్న మల్లప్ప తెలిపారు.

## పివికేకే లో హెూండా ఇండియా రోడ్ సేఫ్టీ అవగాహన



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా సురక్షిత రైడింగ్ అలవాట్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో హెూండా మోటార్సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా అనంత పురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, శ్రీ సాయి వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలలో ఒక ఇంటరాక్టివ్ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 2400 మంది విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. యువ రోడ్ యూజర్లకు రహదారి భద్రత విద్యను సులభంగా, ప్రాయోగికంగా, సంబంధితంగా అందించడమే లక్ష్యంగా ఈ కార్యాచరణ చేపట్టబడింది. యువతతో నేరుగా మమేకం కావడం ద్వారా వారి కుటుంబ సభ్యులు, సమాజం అంతటా సురక్షిత రైడింగ్ అలవాట్లను అవలంబించేలా ప్రభావితం చేయవచ్చు. రోడ్ సేఫ్టీ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రమాదాలను ఊహించుకునే శిక్షణ, క్విజ్లు, గేమ్స్, హెల్మెట్ వినియోగంపై కార్యకలాపాలు, ఇతర యాక్టివిటీల ద్వారా విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చారు. ఇవి రోడ్డు పై తమ బాధ్యతను అర్థం చేసుకోవడానికి, రహదారి భద్రతా సూత్రాలను నేర్చుకోవడానికి, వాటిని అనువర్తించడానికి సహాయపడతాయని నిర్వాహకులు తెలిపారు.

## ఉగ్రదాడులతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు

**- ఉగ్రదాడిపై తీవ్రంగా ఖండన**



కదిరి టౌన్, మేజర్ న్యూస్:జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్ వద్ద పర్యా టకులపై జరిగిన ఉగ్రదాడిని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ముష్కర మూకలు పిరికిపంద చర్యగా పేర్కొంటూ, దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించరాదని ఆయన చెప్పారు.పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగపరిచే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని ఆస్థానమైనది అన్నారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు.

## కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకాయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకాయ స్వామి దేవాలయంలో గోరంట్ల మండలంలోని టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవస్థానం నందు స్వామి వారిని గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తా బాలకృష్ణ చౌదరీ, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, పూలేరు మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, రెడ్డిచెరువు పల్లి మాజీ సర్పంచ్ నిడిమామిడప్ప, గౌనివారిపల్లి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఉత్తమ్ రెడ్డి లు దర్శించుకున్నారు.

# చిన్నారులకు టీకాలతోనే ఆరోగ్యం

# అంతర్జాతీయ టీకాల వారోత్సవం

**డా. మనోహర్ గాంధీ. సి, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, కిమ్స్ సవీర, అనంతపురం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రతి చిన్నారి ఆరోగ్యానికి టీకాలు చాలా కీలకం. పుట్టిన శిశువు నుండి తప్పనిసరిగా టీకాలు వేయించాలి. దీంతో వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందుకోసం ఏప్రిల్ మాసంలో అంతర్జాతీయ టీకాల వారోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా టీకాలపై ప్రజల్లో అవగాహన కోసం వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతారు. ఈ సంవత్సరం "ప్రతి ఒక్కరికీ టీకాలు అందుబాటులో ఉండడం మానవుల చేత సాధ్యమే." అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. టీకాలు మానవాళికి అందించిన గొప్ప విజయాలలో ఒకటి. గత 50 సంవత్సరాలలో టీకాలు కనీసం 154 మిలియన్ల ప్రాణాలను కాపాడాయి. శిశు మృతుల రేటు తగ్గడంలో టీకాల వాటా సుమారు 40% ఉంది. తల్లిదండ్రులు సాధారణంగా ఉండే కొన్ని సందేహాలపై మనం చర్చిద్దాం:

**1 పిల్లలకు టీకాలు అవసరమా?**

పిల్లల ఇమ్యూన్ సిస్టమ్ (రక్షణ వ్యవస్థ) పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల 5 ఏళ్ల వయస్సు వరకు వారు ప్రాణాంతక సంక్రమణలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. టీకాలు వారికి రక్షణ కలిగిస్తాయి.

**2. టీకాల వల్ల ఏయే వ్యాధులను నివారించవచ్చు?**

శ్వాస సంబంధిత వ్యాధులు, విరేచనాలు అనేవి 5 ఏళ్ల లోపు పిల్లల మృతికి ప్రధాన కారణాలు.

బిసిజి, డిపిటి, న్యూమోనియా వంటి శ్వాస సంబంధిత వ్యాధులకు, రోటవైరస్, కలరా, విరేచనాల నివారణకు

ఇతర వ్యాధులు: హెపటైటిస్ ఏ %డ% బి, పోలియో, మంప్స్, రుబెల్లా, చికెన్ పాక్స్, టిటానస్, హెచ్ పి వి (గర్భాశయ క్యాన్సర్), టైఫాయిడ్, మెనింజోకోకల్, జపనీస్ ఎన్సెఫలైటిస్

**3. ఇవన్నీ ప్రభుత్వ టీకాల షెడ్యూల్లో ఉంటాయా?**

ప్రభుత్వం అందించే టీకాలు: బిసిజి, హెపటైటిస్ బి, ఓపివి, డిపిటి, రోటవైరస్, ఇన్ఫ్లుఎంజా, తట్టు, గవదబిళ్ళలు. ఇవిగాకుండా ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ద్వారా సిఫారసు చేసిన ఇతర టీకాలు కూడా ఉన్నాయి %-% తల్లిదండ్రులు డాక్టర్ను సంప్రదించి ఇవి వేయించవచ్చు.

**4. ఎప్పటికి టీకాలు వేయాలి?**

ప్రభుత్వం మరియు ఐఏపి టీకా షెడ్యూల్ ప్రకారం వయస్సు ఆధారంగా వేయాలి. సరైన సమయంలో టీకాలు వేయడం ద్వారా పిల్లలకు సమయానుసారంగా రక్షణ కల్పించవచ్చు.

**5. టీకాలు వేయించిన తరువాత వ్యాధుల నుండి 100% రక్షణ లభిస్తుందా?**

ప్రతివారు ఒకే విధంగా రెస్పాండ్ అవ్వరు, అయినా టీకాలు వేయించిన పిల్లలు తీవ్రమైన సంక్రమణలకు గురయ్యే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది.

**6. టీకాల వలన మరే లాభాలున్నాయా?**

హెర్డ్ ఇమ్యూనిటీ అనే పద్ధతి ద్వారా టీకాలు ఇతరుల్ని కూడా రక్షిస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, క్యాన్సర్ చికిత్స పొందేవారు, మరియు రోగ నిరోధక శక్తి తక్కువవారిని.

**7. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా టీకా వేయించాలా?**

అవును. పల్స్ పోలియో కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక డ్రైవ్. 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఓపివి ఇవ్వడం అవసరం. ఇది రొటీన్ టీకాతో పాటు ఇవ్వాలి.

**8. ఓ వ్యాధి ఒకసారి వచ్చినా టీకా అవసరమా?**

చికెన్ పాక్స్ వంటి కొన్ని వ్యాధులు మినహా, మిగిలిన చాలా వ్యాధులకు టీకాలు అవసరం ఉంటుంది పూర్తి రక్షణ కోసం.

**9. టీకా తరువాత జ్వరం, వాపు వంటి లక్షణాలు వస్తే ఏమైనా సమస్యా?**

హెపటైటిస్ బి, డిపిటీ వంటి టీకాల తర్వాత స్వల్పమైన జ్వరం, వాపు, నొప్పి రావడం సాధారణం. ఇవి శరీరంలో టీకా ప్రతిస్పందనకు సంకేతాలు. 10. ఒక్కసారిగా బహుళ టీకాలు వేయించవచ్చా? అవును, ఒకేసారి బహుళ టీకాలు వేయించవచ్చు. ఇది ఏవైనా అధిక దుష్ప్రభావాలు కలిగించదు. దీని వలన డాక్టర్ను తిరిగి తిరిగి కలవాల్సిన అవసరం తగ్గుతుంది. పిల్లలను వ్యాధుల నుండి రక్షించడంలో టీకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సమయానికి టీకాలు వేయించడం ద్వారా మన పిల్లలను భద్రంగా ఉంచుదాం. టీకాలు వేయించండి ఆరోగ్యాన్ని కాపాడండి..

## టిడిపి కార్యకర్తలకు సభ్యత్వ కార్డులు పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ కార్డులు కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది. సీనియర్ నాయకులు వెంకటేష్,పెద్ద నాగముని, మాసుల చంద్ర తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ కార్యకర్తకు కల్పించని సముచిత స్థానం టిడిపిలో సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ కల్పించారని తెలియజేశారు. కార్యకర్తల కోసం ప్రత్యేకంగా టిడిపి పార్టీ సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువు ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ,టిడిపి నాయకులు బెస్త పాపన్న. బెస్త శంకర్, మాసుల ప్రకాష్ తతితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపి.. పదిలో మెరిసినా కేజీబీవీ విద్యార్థులు

పరిగి మేజర్ న్యూస్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 2024-2025 కస్తూర్బా గాంధీ విద్యాలయ పాఠశాల విద్యార్థులు సత్తా చాటుకు న్నారు. పరిగి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 39మందికి గాను 31మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి స్థానంలో సి.పావని553/600 రెండోస్థానంలో కె. అక్షయ 543/600 మూడో స్థానంలో కే. జయలక్ష్మి 542/600 ఉత్తీర్ణత సాధించారు 500 మార్కులు సాధించిన విద్యార్థులు ఏడు మంది.కేజీబీవీ ప్రిన్సిపల్ సువర్ణ అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులను అభినందించారు.







## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ పుట్టపర్తి నుండి కదిరి వరకు పాదయాత్ర



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలం టూ దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వహిస్తున్న నిర్లక్ష్యం కారణంగా బోయలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ప్రభుత్వ విధానానికి నిరసనగా జిల్లా కేంద్రం పుట్టపర్తి నుండి కదిరి నరసింహ స్వామి దేవస్థానం వరకు మే నెల 8,9,10 తేదీలలో వాల్మీకుల ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టనున్నట్లు జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో ఏ సామాజిక వర్గానికి ఎదుర్కొని పరిస్థితి వాల్మీకి బోయలు ఎదుర్కొంటున్నారని, గత పాలకుల నిర్వాకం, నిర్లక్ష్యం కారణంగా వాల్మీకి బోయలు రాష్ట్రంలో మైదాన ప్రాంతంలో బీసీలుగా, ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీలుగా చలామణి అవుతు న్నారని, ఈ విధానం వలన వాల్మీకి బోయలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తమ హక్కుల సాధన కోసం రాష్ట్రంలోని తమ సామాజిక వర్గం ఐక్యంగా ఈ కార్యక్ర మంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ చర్యలు చేపట్టాల న్నారు. తమ డిమాండ్ల సాధన కోసం వాల్మీకి బోయలతో కలసి పెద్ద ఎత్తున ఈ పాదయా త్రలో పాల్గొన్నట్లు పాదయాత్రకు సంబం ధించి అనుమతి నిమిత్తం ఎస్పీ రత్నాకు వినతిపత్రం సైతం అందజేసినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో నాగార్జున, అఖిల్ కుమార్, కొత్తచెరువు అనిల్, బోయ అనిల్, బోయ మధు, మహేష్ కుమార్ పాల్గొన్నారు.